మధుర ఫలం..విష తుల్యం..

-నగరానికి భారీగా చేరుతున్న మామిడి దిగుమతి
-పండ్లుగా మాగించేందుకు రసాయనాలు వాడుతున్న వ్యాపారులు
-రహస్య గోదాముల్లో గుట్టుచప్పుడు కాకుండా నిల్వలు
-చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

హైదరాబాద్, మార్చి 30,ప్రభాతవార్త: మామిడి పండ్లు పసుపురంగులో నిగనిగలాడుతుంటూ తొందరపడి కొనుగోలు చేయొద్దు.అవి కార్బైట్,రసాయనాలతో పండించినవా,లేకా సహజసిద్ధంగా పండినవా తెలుసుకుని కొనుగోలు చేయండి. ఆరోగ్యకరమైన పండ్లను కొందరు వ్యాపారులు లాభాపేక్షతో విషతుల్యం చేస్తున్నారు. రసాయనాలు,కార్బైట్ వంటివి ఉపయోగించి కృతిమంగా పండ్లను మగ్గిస్తున్నారు. ఇవి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని శాస్త్రవేత్తలు హెచ్చరించడంతో ఈవిధానాన్ని ప్రభుత్వం నిషేదించింది. వ్యాపారులు రసాయనాలతో పండ్లను మగ్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది అయినా వారిలో మార్పు కనిపించడం లేదు. జాంబాగ్ ,సికింద్రాబాద్ మోంజా మార్కెట్ లతోపాటు కొత్తపేట్ పాతఫ్రూట్ మార్కెట్ సమీపంలోని కొన్ని గోదాముల్లో కొందరు వ్యాపారులు నిషేదిత రసాయనాలతో పండను మగ్గిస్తున్నారు. ఇలా అరటి,మామిడి,దానిమ్మ వంటి పండ్లను సహజ సిద్ధంగా మగ్గిస్తేనే రుచితో పాటు,శరీరానికి అవసరమైన ప్రోటీన్లు,విటమిన్లు అందిస్తాయి. కృతిమంగా మగ్గిస్తే వాటితోపాటు అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉంది.

మామిడి పండ్లే..

వేసవిలో పండ్ల మార్కెట్ కుట న్నుల కొద్దీ మామి డి దిగుమతి ఉంటుంది. సీజన్ కేవలం రెండు నెలలే ఉండటంతో వాటిని సహజ పద్ధతిలో మ గ్గించడానికి సమయం పడుతుందని వ్యాపారులు కార్బైట్,ఫ్రౌడర్‌ను వినియోగిస్తున్నారు. పక్వానికి రాని పండ్ల మధ్య రసాయనాలు ఉంచడం వల్ల అవి తెల్లవారే సరికి మగ్గిపోతాయి. అటువంటి పండ్లు తినడం వల్ల ఆరోగ్యానికి చేటు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు.రసాయనాల వినియోగంపై ఫుడ్‌సేఫ్టీ, ఉద్యానవన,మార్కెటింగ్ శాఖ అధికారులు నిఘా పెట్టినా చాలామంది వ్యాపా రులు శివారు ప్రాంతాల్లో తమకార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

రహస్య గోదాములు..

అతిపెద్ద పండ్ల మార్కెట్ అయిన గడ్డిఅన్నారం మార్కెట్‌లో గతంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించగా కార్బైట్ చైను నుంచి దిగుమతి అవుతున్న రసాయన పౌడర్‌ను వినియోగిస్తున్నట్లు బయటపడింది.అయితే ఇటీవల మార్కెట్ సైతం శివారు ప్రాంతానికి తరలడంతో అక్కడ సమీప ప్రాంతాలతోపాటు, గతంలో గడ్డిఅన్నారం, చైతన్యపురి ప్రాంతాల్లో వినియోగించుకున్న గోదాంలలో తమ కార్యకలాపాలను యథావిధిగా కొన సాగిస్తున్నారు. అక్కడ కార్బైట్‌తో మాగిం చిన తర్వాత సిటిలోని చిన్నచిన్న వ్యాపారులకు అమ్ముతున్నారు.ముఖ్యంగా చైనానుంచి దిగుమతి అయిన కార్బైట్‌ను గోదాముల్లో నిల్వచేస్తున్నారు. పండ్లను ఇక్కడికి తరలించడం లేదా కోరుకున్న వ్యాపారులకు వారి స్థావరాలకే రసాయన పౌడర్‌లను పంపిణీ చేస్తున్నారు. రెయిన్ బజార్, మొఘల్‌పురా, మీర్‌చౌక్‌తో పాటు,హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, చర్లపల్లి, కాటేదాన్, పహాడీషరీ ఫ్ వంటి ప్రాంతాల్లో రహస్య గోదాముల్లో ఉన్నాయి.

గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

-క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ
-జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి

హైదరాబాద్, మార్చి 30,ప్రభాతవార్త: జిల్లాలో గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్పిజి డొమెస్టిక్ సిలిండర్లు కమర్షియల్‌గా వాడితే కఠినంగా వ్యవహరిస్తామని అలాగే కొరత సృష్టించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం ఎల్పీజీ గ్యాస్ ఇంటి అవసరాలకు నిరంతర సరఫరా జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా రెవిన్యూ, పోలీస్ అలాగే పౌర సరఫరాల అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఆమె తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 435 కేసులు నమోదు చేయడం జరిగిందని అలాగే హోటల్స్, అక్రమ వినియోగదారుల వద్ద నుండి 800 ఎల్పిజి సిలిండర్లు సీజ్ చేయటం జరిగిందని ఆమె తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మొద్దని తెలుపుతూ ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఎల్పిజి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1800425003331967, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 7416687878కు ఫిర్యాదు చేయాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రులు, వసతి గృహాలు, ఆరోగ్యశ్రీ కి అందుతున్న తీరును పై సమీక్షించి గ్యాస్ బుకింగ్ చేసిన వినియోగదారులకు నిరంతరం సరఫరా జరగాలని ఆమె సివిల్ సప్లై అధికారులు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎటువంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని, జితేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఈ వెంకటాచారి, సివిల్ సప్లై అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి, డిఆర్‌వో వెంకటాచారి తదితరులు

హైదరాబాద్ వార్త

చెరువుల పునరుద్ధరణకు 'ఆంఫిబియస్ ఎక్స్కవేటర్'

హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండిఎ) చెరువుల పునరుద్ధరణ,సంరక్షణ కార్యక్రమాలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు అత్యాధునిక 'అంబిఫిబియస్ ఎక్స్కవేటర్' యంత్రాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. సోమవారం పీవీ మార్గ్, సంజీవయ్యనగర్ పార్కు సమీపంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి 2.87 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన అంబిఫిబియస్ ఎక్స్కలేటర్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హెచ్ఎండిఎకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. వారిలో జెఎంసి వెంకన్న, చీఫ్ ఇంజనీర్ బి. రవీందర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.వి.వి.ఎస్.అప్పారావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ అంబిఫిబియస్ ఎక్స్కవేటర్ నీటితో నిండిన,మడుగు ప్రాంతాల్లో పనిచేసేలా ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది. చెరువులు,సరస్సుల అడుగుభాగంలో పేరుకుపోయిన మట్టిని తొలగించడం (డీసిల్టింగ్), డ్రెడ్జింగ్ పనులు, బండల బలోపేతం, నీటి మొక్కల తొలగింపు, చెత్త తొలగింపు, పాత చెరువుల పునరుద్ధరణ వంటి కార్యక్రమాల్లో విస్తృతంగా వినియోగించబడుతుంది. ముఖ్యంగా హుస్సేన్‌సాగర్ చెరువు పరిస్థితిని మెరుగుపరచడంలో ఈ యంత్రం కీలక పాత్ర పోషించనుంది. అలాగే గణేశ్ నిమజ్జనం, దుర్గాపూజ, బతుకమ్మ, ఛఠ్ పూజ.. వంటి ప్రధాన పండుగల సందర్భంగా విగ్రహ నిమజ్జన కార్యక్రమాలను సాఫీగా నిర్వహించడంలో కూడా ఈ యంత్రాన్ని సమర్థంగా వినియోగించనున్నారు. యంత్రం సమర్థవంతంగా పనిచేయడానికి ప్రతి షిఫ్ట్‌లో ఒక నైపుణ్యంతో కూడిన ఆపరేటర్,ఒక సెమీస్కిల్డ్ ఆపరేటర్ నియమించబడతారు. అదనంగా, అవసరమైనప్పుడు సర్వీస్ ఇంజనీర్ మద్దతు కూడా అందుబాటులో ఉంటుంది. దీంతో నగరంలో చెరువుల నిర్వహణ,పర్యావరణ పరిరక్షణ దిశగా హెచ్ఎండిఎ తీసుకున్న ఒక ముఖ్యమైన ముందడుగు.



అంబిఫిబియస్ ఎక్స్కవేటర్' ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు

ప్రభుత్వ ఉద్యోగులకు రాయితీలతో ఈవీ వాహనాలు :మంత్రి పొన్నం ప్రభాకర్

ఈవీ వాహనాలను ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌తో కలిసి సోమవారం మినిస్టర్ క్వార్టర్స్ నుండి అసెంబ్లీకి ఎలక్ట్రిక్ కారులో ప్రయాణం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈవీ వాహనాలకు 10-20 శాతం ప్రోత్సాహానికి ముందుకు వచ్చిన టాటా మోటార్స్‌ను అభినందించారు. కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడడానికి ప్రభుత్వం ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈవీ వాహనాల్లో కంపెనీలు 10-20 శాతం రాయితీలు కల్పిస్తున్నాయని తెలిపారు. ఇవి పాలసీలో భాగంగా ప్రభుత్వం 100 రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు ఇచ్చిందన్నారు. ఇప్పటి వరకు దాదాపు వెయ్యి కోట్లు మినహాయింపు ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈవీ వాహనాల ప్రోత్సాహంలో భాగంగా చార్జింగ్ స్టేషన్‌లు, మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు =రాయితీ ప్రకటించడానికి ముందుకు వచ్చిన మోటార్స్ సంస్థలకు అభినందనలు తెలిపారు.ఇప్పటికే మహీంద్ర ఎలక్ట్రిక్, గ్రావిటన్ మోటార్స్,ఓలా ఎలక్ట్రిక్స్, ఆతార్ ఎనర్జీ కంపెనీలు ముందుకు వచ్చాయని,ఈవీ వాహనాలను ప్రోత్సహించడానికి మరిన్ని కంపెనీలు ముందుకు రావాలని ప్రభుత్వం తరుపున మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

డబుల్ మర్డర్.. పోలీసుల అదుపులో నిందితుడు..!

- మరిన్ని నేరాలపై పోలీసుల ఆరా - బెట్టింగ్‌ల కోసం డ్రైవర్ ఘాతుకం

జూబ్లీహిల్స్, మార్చి 30, ప్రభాతవార్త: తెలిసిన వృద్ధులను లక్ష్యంగా చేసుకొని మాయమాటలు చెప్పి నగరానికి దూరంగా తీసుకెళ్లి హతమార్చి వారి వద్ద ఉన్న ఆభరణాలను దోచుకునే నిందితుడిని జూబ్లీహిల్స్ జోన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 15న జూబ్లీహిల్స్ లోని మస్తాన్ నగర్ లో నివసించే మంగమ్మ (56) రోడ్ నెంబర్ 63 ఏ లో ఇస్త్రీ పని చేసేందుకు వెళ్లి అదృశ్యమైంది. ఈ సంఘటనపై ఆమె కుమారుడు చిటికినోలు సాయి బాబు (32) జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఫిలింనగర్ లో నివసించే యాదమ్మ(78) సైతం అదృష్టం అవ్వగా వారి కుటుంబ సభ్యులు ఫిలింనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ రెండు అదృష్టం కేసులపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆసక్తికరమైన అంశాలను గుర్తించారు. అదృష్టమైన మహిళలకు సంబంధించిన ప్రాంతాల నుంచి సేకరించిన సిసి ఫుటేజ్ ల ఆధారంగా జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 44 ఏ లో ఒక వైద్యులు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న సాయి వాసు (29) ని పోలీసులు అనుమానితుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతను విచారించగా ఇద్దరు మహిళలను తాను మాయమాటలు చెప్పి కార్లో నగరానికి అవతలికి తీసుకెళ్లి హత్య చేసి వారి వద్ద ఉన్న చెవి కమ్మలు, చేతికున్న బంగారు గాజులు ఇతర బంగారు వస్తువులను దోచుకున్నట్లు పోలీసుల ముందు ప్రాథమికంగా అంగీకరించాడు. బెట్టింగ్ అనే పద్యంలోనే వాసు ఈ తప్పు దారి నేర్చుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ రెండు సంఘటనలతో పాటు ఇతర సంఘటనలపై సైతం పోలీసులు దృష్టి సారించారు. కాగా తనకు పరిచయం ఉన్న మహిళలనే లక్ష్యంగా చేసుకొని వాసు ఈ హత్యలు దోపిడీకి పాల్పడ్డట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితుడిని ప్రస్తుతం ఫిలింనగర్ పోలీసులు విచారిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వస్త్రాల మార్కెట్‌లో అగ్ని ప్రమాదం

-కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కేబుళ్లు

చార్మినార్,మార్చి 30 ప్రభాతవార్త : పాతబస్తీ నబీఖానా వస్త్రాల మార్కెట్‌లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది.ఈ అగ్ని ప్రమాదంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు చెందిన కేబుళ్లు,దుకాణాలకు చెందిన బోర్డులు కాలిపోయాయి. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు మంటలు అంటుకున్న సమయంలో మార్కెట్‌లోని వస్త్రాల షాపులు తెరవనందున పెద్ద ప్రమాదం తప్పింది. మార్కెట్ కోసం విద్యుత్ అధికారులు నబీఖానా రహదారిలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కాగా సోమవారం ఉదయం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు మంటలు అంటుకున్నాయి.ఫైర్ఇంజన్ వచ్చి మంటలను ఆర్పివే యటంతో వస్త్రాల వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు చెంది కేబుళ్లు కాలిపోయాయి.అగ్ని ప్రమాదం ఎలా జరిగిందన్న విషయం తెలియవలసి ఉంది.కాగా ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో నయాపూల్ శీతల మాత మందిరం వద్ద రెండు విద్యు త్ ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోయి ఇరవై లక్షల రూపాయల నష్టం జరిగిన విషయం విధితమే.

అగ్ని ప్రమాదంలో కాలిపోయి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కేబుళ్లు

మరోసారి సాంకేతిక లోపంతో నిలిచిన మెట్రో రైలు

హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త సాంకేతిక లోపంతో మెట్రో రైలు జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్ స్టేషన్ వద్ద నిలిచిపోయింది. దాదాపు 10 నిమిషాలపాటు రైలు ఆగిపోవడంతో ఆయా మార్గాల్లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మెట్రో రైలులో ఇటీవలే సాంకేతిక లోపం ఏర్పడిన విషయం తెలిసిందే. అయితే తాజాగా మెట్రో రైలులో మరోసారి సాంకేతి లోపం తలెత్తింది. సాంకేతిక లోపంతో మెట్రో రైలు జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ స్టేషన్ వద్ద నిలిచిపోయింది. దాదాపు 10 నిమిషాలపాటు రైలు ఆగిపోవడంతో ఆయా మార్గాల్లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ఇబ్బందికి లోనయ్యారు.కాగా రీసెంట్‌గా భరత్‌నగర్ మెట్రో స్టేషన్ మధ్య మెట్రో రైలు 8 నిమిషాల పాటు ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సాంకేతిక సమస్యల వల్లనే రైలు ఆగిపోయిందని మెట్రో రైలు అధికారులు పేర్కొన్నారు.

ఉజ్జయిని మహాకాళీ ఆలయం హుండీ ఆదాయం రూ 23,42,403లు

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో హుండీ లెక్కింపు.

బేగంపేట మార్చి 30,ప్రభాతవార్త సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయం హుండీ లెక్కింపు చేసారు.80రోజులకు సంబంధించిన హుండీలు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీదేవి,ఆలయ కార్యనిర్వహణాధికారి జి.మనోహర్ రెడ్డి ,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సురిటి రామేశ్వర్,కామేశ్వర్,మాజీ ధర్మకర్తలు,భక్తుల సమక్షంలో సోమవారం నిర్వహించారు.ఈ లెక్కింపులో నోట్లు రూ 21, 34,803,కాయిన్స్ రూ 2,07,600లు,మొత్తం రూ 23,42,403లు మొత్తం మిశ్రమ బంగారం 45గ్రాముల 260మిల్లీ గ్రాములు మిశ్రమ వెండి 350గ్రాములు కానుకల రూపంలో వచ్చినట్లు ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి తెలియజేసారు.

బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పట్ల హర్షం

జూబ్లీహిల్స్, మార్చి 30, ప్రభాతవార్త: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభివృద్ధికి తాజా బడ్జెట్లో నిధుల కేటాయింపుపై వైస్‌ఛాన్సలర్ ప్రొ.ఘంటా చక్రపాణి, యూనివర్సిటీ అన్ని విభాగాల డైరెక్టర్లు ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ అంతర్జాతీయ పరిశోధనా కేంద్రం భవన నిర్మాణం కోసం రూ. 100 కోట్లు, పలు అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్ల గ్రాంటును, అదేవిధంగా ఉద్యోగుల జీత భత్యాల కోసం రూ. 24.30 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం హర్షనీయమన్నారు. యూనివర్సిటీలో నిర్వహించిన అన్ని విభాగాల అధిపతుల సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డా.యోగితా రాణా, ఐఏఎస్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులను విద్యార్థులకు ఉపయోగపడేలా మౌళిక వసతుల కల్పనకు ఉపయోగించనున్నట్లు ప్రొ.ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ ప్రొ. పుష్పా చక్రపాణి, డైరెక్టర్లు, డీన్లు ప్రొ. ఆనంద్ పవార్, ప్రొ. రబీంద్ర నాథ్ సోలమన్, ప్రొ. పల్లవీ కాబడే, ప్రొ. శ్రీదేవి, ప్రొ. వెంకట రమణ, ప్రొ. భోజు శ్రీనివాస్, ప్రొ. చంద్రకళ, ప్రొ. రాణి రజితమాధురి, డా. వై. వెంకటేశ్వర్లు, డా. ఏ.రమా దేవి, ఫైనాన్స్ ఆఫీసర్ వేణు గోపాల్ తదితరులు ఉన్నారు.

ఇందిరాపార్కు స్థలాన్ని కబ్జాకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

-జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

ముషీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త: ఇందిరా పార్కులో కరాటే కోచింగ్ సెంటర్ పేరుతో స్థలాన్ని కబ్జాకు చేసేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులను హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆదేశించారు. ఇటీవల ఇందిరాపార్కులో కరాటే కోచింగ్ పేరుతో అక్రమనిర్మాణాలకు పాల్పడుతున్నారని, ఇందిరాపార్కు వాకర్స్ ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హైడ్రా కమీషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ విభాగం అధికారులు, కవాడిగూడ సర్కిల్ డిఎంసీ ఆర్.పుష్పలత, వివిధ శాఖల అధికారులతో కలసి అక్రమ నిర్మాణాలకు పాల్పడిన స్థలాన్ని పరిశీలించారు. కరాటే సెంటర్ పేరుతో షఫీయుద్దీన్ అనే నిర్వాహకుడు ఎలాంటి అనుమతులు లేకుండా పార్కు ప్రహరీని కూల్చివేసి, షెడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించాడని, దీనిని తాము అడ్డుకుని హైడ్రాకు ఫిర్యాదు చేసినట్లు వాకర్స్ తెలియచేశారు. ఇంత జరుగుతున్నా పార్కు అధికారులు, జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ విభాగం అధికారులు ఎందుకు స్పందించలేదని వాకర్స్ ప్రశ్నించారు. పార్కు ప్రహరీని కూల్చి వేసిన సదరు కాంట్రాక్టర్, కరాటే కోచింగ్ సెంటర్ నిర్వాహకునిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కమీషనర్ రంగనాథ్ మాట్లాడుతూ ఇందిరా పార్కులో కరాటే కోచింగ్ సెంటర్ పేరుతో జీహెచ్ఎంసీకి ఎటువంటి రుసుము చెల్లించకుండా, జీహెచ్ఎంసీ అధికారులు, పార్కు సబంధించిన అధికారులకు సమాచారం ఇవ్వకుండా శాశ్వత ప్రాతిపదికన షెడ్డు నిర్మాణంకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. వారం రోజులలోగా కాంట్రాక్టర్, కరాటే కోచింగ్ సెంటర్ నిర్వాహకులు స్పందించి, కూల్చిన ఇందిరాపార్కు ప్రహరీని నిర్మించాలని, లేనిపక్షం నిర్మాణ సామగ్రిని వేలం వేసి, ఈ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆయన సంబంధిత పార్కు అధికారులకు, జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పార్కులు హైడ్రా పరిధిలోకి వస్తాయని, ఎవరైనా వారి స్వార్థం కోసం పార్కు స్థలాలను కబ్జా చేయాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ సర్కిల్ డిఎంసీ ఆర్.పుష్పలత, ఇందిరాపార్కు డిఈ చంద్రశేఖర్, జీహెచ్ఎంసీ డిఈ భార్గవ్‌రెడ్డి, హైడ్రా అధికారి నరసింహరావు, స్పోర్ట్స్ అధికారి మోయినుద్దీన్, అసిస్టెంట్ కే.శ్రీనివాస్ గౌడ్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ మేనేజర్ కృష్ణయ్య ఇందిరాపార్కు సూపర్‌వైజర్ మౌనిక పాల్గొన్నారు.



ఇందిరాపార్కులో కరాటే పేరుతో కబ్జాకు గురైన ప్రదేశాన్ని పర్యవేక్షిస్తున్న హైడ్రా రంగనాథ్

ప్రజావాణిలో సమస్యలకు తక్షణ పరిష్కారం

- ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ (ఎంఎంసి) ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఎంఎంసి కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి స్వయంగా పాల్గొన్న ప్రజావాణిలో ప్రజలు వారి సమస్యలను నేరుగా ఉన్నతాధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు కూడా పాల్గొని ప్రజల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో మొత్తం 22 వినతిపత్రాలు అందగా, వాటిని సంబంధిత విభాగాలకు పంపించి తక్షణ పరిష్కారం కోసం కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని, వాటి పరిష్కారం వరకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని కమిషనర్ తెలిపారు. ప్రజావాణిలో అందిన వినతిపత్రాలు - విభాగాల వారీగా: ఇంజినీరింగ్ విభాగంలో 9, ఫుడ్ సేఫ్టీలో ఒకటి, రెవెన్యూ విభాగంలో రెండు, టౌన్ ప్లానింగ్ విభాగంలో 10 చొప్పున వినతిపత్రాలు అందాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కమిషనర్,(పారిశుధ్యం,ఫైనాన్స్) రఘుప్రసాద్, అదనపు కమిషనర్ పరిపాలన వేణుగోపాల్, చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

మల్కాజ్‌గిరి నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాపర్టీలు సీజ్

ఆస్థిపన్ను చెల్లించని ఆస్థులు సీజ్ చేయబడతాయని మల్కాజ్‌గిరి నగర పాలక సంస్థ కమీషనర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఎంఎంసీ పరిధిలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. మల్కాజ్‌గిరి నగరపాలక సంస్థ పరిధిలోని 14 సర్కిళ్లలో ఆస్థి పన్ను చెల్లించని సుమారు 75 ప్రాపర్టీలను మార్చి నెలలో సీజ్ చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఆస్థి పన్ను అధికంగా బకాయిపడ్డ 677 ప్రాపర్టీలకు డిస్ట్రెస్ నోటీసులు అందచేశారని, రేపటిలోగా ఆస్తి పన్ను చెల్లించకపోతే ఈ ప్రాపర్టీలు సీజ్ చేయబడతాయని స్పష్టం చేశారు. ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 90 శాతం మాఫీ అమలులో ఉందని, ఆస్తిపన్ను బకాయిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మార్చి 31లోగా ఆస్తి పన్ను చెల్లించాలని సూచించారు. ఏప్రిల్ 1 నుంచి ఆస్తిపన్ను వసూలు డ్రైవ్ ఉంటుందని, కానీ బకాయిల వడ్డీపై 90శాతం మాఫీ ఉండదని, అప్పుడు వడ్డీతో సహా ఆస్తి పన్ను చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు.

సిఎం సారూ మీరే దిక్కు..

-పేట్‌బషీరాబాద్, నిజాంపేట్‌లో వంటా వార్పు

హైదరాబాద్, మార్చి 29 ప్రభాతవార్త : పేట్‌బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలనే కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. నిజాంపేట్‌లోని స్థలంలో సోమవారం జెఎన్‌జెఎస్‌హెచ్ సభ్యులు వంటావార్పు చేశారు. ఈ సందర్భంగా మారేపల్లి లక్ష్మణ్, పి. శ్రీనివాస్‌రావుతోపాటు పలువురు సభ్యులు మీడియాతో మాట్లాడుతూ, 16 ఏళ్ల నుంచి తాముపడుతున్న కష్టాలను వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు తమకు స్థలాలు ఇవ్వడానికి అడ్డంకి కాదని, హైదరాబాద్‌లో ఉద్యోగ బాధ్యతలు చూస్తున్న తమకు నగరానికి దూరంగా ఇవ్వాలన్న ఆలోచన సరికాదన్నారు. ఇప్పటికే 90 మంది సభ్యులు మృతి చెందారని,మరో 200 మందికిపైగా జర్నలిస్టులు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అపాయింట్ ఇస్తే... 16 ఏళ్లుగా సొంతింటి సాకారం కోసం తాముపడుతున్న కష్టాలను వివరిస్తామని జరహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ సభ్యులు వేడుకున్నారు. అరకొర జీతాలతో నెట్టుకొస్తున్న జర్నలిస్టులు 16 ఏళ్ల కిందట అపసోపాలు పడి రెండు లక్షల చొప్పున 12.33 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు కట్టినట్లు చెప్పారు. అప్పటినుంచి ప్రభుత్వాలు, కోర్టులు సానుకూలంగా ఉన్నా కమిటీ పెద్దలు తమను మోసం చేశారని ఆరోపించారు. నిజాంపేట్, పేట్‌బషీరాబాద్‌లో అక్రమాలవెనుక కమిటీ పెద్దలు ఉన్నారని, ప్రభుత్వం విచారణ జరిపిస్తే నిజాలు బయటపడతాయని పేర్కొన్నారు. 2024లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలిచి మరీ రవీంద్రభారతిలో పేట్‌బషీరాబాద్ స్థలాన్ని అందజేస్తూ... ఆ ఫలితం లేకుండా కమిటీ పెద్దలు దుర్మార్గంగా వ్యవహరించారని వాపోయారు. జర్నలిస్టుల బాధలు తెలిసిన మనసున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... తమకు నిజాంపేట్, బషీరాబాద్ స్థలాలే కేటాయించాలని వేడుకున్నారు.

పేద రోగుల సహాయకులకు అన్నదానం

అన్నదానం చేస్తున్న ఆసద్,అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ముజీబ్

అఫ్జల్‌గంజ్,మార్చి 30ప్రభాతవార్త: అసద్,అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యం కోసం పేద రోగులకు ఉచితంగా అన్నదానం చేశారు.ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 400 మంది పేదరోగులకు ట్రస్ట్ చైర్మన్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ఆద్వర్యంలో అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలనుంచి పేద రోగులకు ప్రతినెల మూడు వారాలపాటు అన్నదానం చేయడం,ముఖ్యంగా ముజీబ్ తల్లిదండ్రుల పేరిట అన్నదానం చేయడం పట్ల సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ హైదరాబాద్‌జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్,కార్యనిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఖాలేద్‌అహ్మద్,శంకర్,ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రియూనిట్ శివకుమార్,కార్యదర్శి చంద్రశేఖర్,మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

ఒబిసిని బలోపేతం చేయాలి : ధనలక్ష్మి

తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్‌గా డాక్టర్ జూలూరి ధనలక్ష్మి నియామకం

బేగంబజార్,మార్చి 30ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్‌గా డాక్టర్ ధనలక్ష్మిని నియమించారు.ఈమేరకు గాంధీభవన్‌లో కార్యాలయంలో ఓబిసి కన్వీనర్‌గా నియమితులైనడాక్టర్ ధనలక్ష్మిని ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బద్దంసతీష్‌గౌడ్, జిల్లా యువజనకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నవీన్‌గౌడ్, అనిష్, ఆనంద్,శ్రీనివాస్‌తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

కొంపల్లి సర్కిల్‌లో జోనల్ కమిషనర్ పర్యటన

శానిటేషన్ పనులను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్

కొంపల్లి, మార్చి 30, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ కొంపల్లి సర్కిల్56 పరిధిలో సోమవారం పర్యటించి శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సాయిబాబా నగర్, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలను సమీక్షించారు.ప్రత్యేకంగా కన్స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్ వ్యర్థాల ఎత్తివేతపై దృష్టి సారించిన కమిషనర్, అవి సమయానికి పూర్తిగా తొలగించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలని, సిబ్బంది క్రమం తప్పకుండా ఫీల్డ్‌లో పనిచేయాలని జోనల్ కమిషనర్ ఆదేశించారు.ఈ పర్యటనలో డీఈఈ తిరుపతి, ఏఈ కృప, శానిటేషన్ సూపర్వైజర్ కె. పోతా రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం

కొంపల్లి సర్కిల్56 కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు ప్రత్యక్షంగా తెలియజేసేందుకు అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా ప్రజావాణి ద్వారా తెలియజేయాలని సూచించారు.

త్వరగా సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలి : మాజీ కార్పొరేటర్

చిక్కడపల్లి మార్చి 30 (ప్రభాతవార్త) : గాంధీనగర్ డివిజన్ అరుంధతి నగర్ బస్తీలో నత్తనడకన సాగుతున్న సిసి రోడ్డు పనులను యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేయాల ని గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ. పావని వినయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె జీహెచ్ఎం సీ ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి బస్తీలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మరో వారం రోజుల్లోగా పనులన్నీ పూర్తి చేసి రోడ్డును ప్రజలకు అందుబా టులోకి తీసుకురావాలని ఏఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్‌ను కోరారు. అలాగే పైప్‌లైన్ పనులు పూర్తయిన చోట మిగిలి ఉన్న రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను వెంటనే చేపట్టాలని వాటర్ వర్క్స్ డీజీఎం వెంకట్ రెడ్డిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, సీనియర్ నేతలు శ్రీకాంత్, ఎం. ఉమేష్, ఆనంద్ రావు, జ్ఞానేశ్వర్, బస్తీ వాసులు శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్, సతీష్, పవన్, బాబీ, కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

గోపినగర్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి కుస్తీపోటీలు

రాష్ట్రస్థాయి కుస్తీపోటీలకు 18మంది ఎంపిక

శేరిలింగంపల్లి,మార్చి 30 ప్రభాతవార్త

రంగారెడ్డిజిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లాస్థాయి అండర్ 20 పురుషులు,మహిళల కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. తుల్జాభవాని వ్యాయామశాల ఆద్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో సోమవారం జరిగిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్‌బాబు, నాగేందర్, ఉమేశ్,పియూష్‌సింగ్, అభిషేక్, జయకిషన్ యాదవ్,సోమనాథ్‌రెడ్డి,మహిళలు అపూర్వ, లక్ష్మీ,శ్రీనిది, రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధ కేజీల పోటీల్లో శివకుమార్,ప్రణవ్‌కుమార్, సాంబా,దనుంజయ్, సందీప్, చరణ్,సంపత్‌కుమార్,దీప్‌సింగ్,రవికిరణ్,అభిరామ్‌రెడ్డిలు మొదటిస్థానాన్ని కైవలం చేసుకున్నారు. వీరందరూ ఏప్రిల్ 2వ తేదిన కామారెడ్డిలో జరుగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిసీసీ ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ ఇంచార్జి రవి కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ ఆశోక్‌గౌడ్,మాజీ కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణ గౌడ్,నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి,మూల వెంకటేశ్ గౌడ్, దుర్గం వీరేశం గౌడ్,విజయ్‌కుమార్‌రెడ్డి, కాటా నరసింహాగౌడ్, కొమర గౌని వెంకటేశ్ గౌడ్,పుట్ట వినయ్‌కుమార్,బెజగం కేశవులు,లీలానంద్ గౌడ్,గోపాల్‌యాదవ్, కలివేముల వీరేశం గౌడ్,పుట్ట శ్రీకాంత్ గౌడ్,గఫూర్,పవన్‌గౌడ్, నర్సింహా తదితరులు పోటీల్లో విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..కుస్తీ అంటే భారతీయ ప్రాచీన మల్లయుద్ధమని,ఒలంపిక్‌లోనూ ప్రాధాన్యతను సంతరించుకున్నదని అన్నారు. అలాంటి కుస్తీ వైపు యువత అడుగులు వేయటం అభినందనీయమన్నారు. లింగంపల్లిలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించిన తుల్జాభవాని వ్యాయామ శాల నిర్వాహకులు లచ్చమోళ్ల పాండు గౌడ్,అరవింద్ గౌడ్, మోహన్‌గౌడ్,రోషన్ గౌడ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్య క్రమంలో రంగారెడ్డిజిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అద్యక్షులు కే.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పాండు, ఉపాద్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్‌సింగ్,కుస్తీ ప్రముఖులు రాజు, శ్రీధర్,రాజ్ కుమార్, సుధాకర్, రమ్య ,శ్రీనివాస్, విశ్వంబర్,నవీన్,ప్రకాశ్‌సింగ్, బస్తీవాసులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కుస్తీపోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు పతకాలను అందిస్తున్న జగదీశ్వర్‌గౌడ్,తదితరులు

చైర్మన్‌తో దురుసుగా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్, మార్చి 30,ప్రభాతవార్త:

హైదరాబాద్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మంచిరేవుల గ్రామంలో మార్చి 28న సిఎం రేవంత్‌రెడ్డి హాజరైన ఓంకారేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపనకు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్‌ను అడ్డుకొని, దురుసుగా ప్రవర్తించి ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి మంత్రి వాకిటి శ్రీహరి తీసుకెళ్లాలని కోరింది. సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో కమిటీ నేతలు చొప్పరి శంకర్ ముదిరాజ్, ఉప్పరి నారాయణ, డా.ఆర్. వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ముదిరాజ్‌లను దూరం పెడితే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతదని కోకాపేటలో ఐదు ఎకరాల ముదిరాజ్ భవనంలోని ట్రస్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిషరీస్‌కు చైర్మన్ ను నియమించారు కానీ, వై స్ చైర్మన్ పదవిని ముదిరాజ్‌ల కు ఇవ్వాలన్నారు. నామినేటెడ్, పార్టీ పదవులు, కోకాపేట భూమి వివాదం వంటి సమస్యలు పరిష్కరించాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. అలాగే ముదిరాజ్ లను బిసిడి నుంచి బిసిఎలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఎవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలుపుకొని తమ సమస్యలు పరిష్కరిస్తే విజయోత్సవ సభ నిర్వహిస్తామని, లేని పక్షంలో ముదిరాజ్ లంతా యుద్ధభేరి మోగిస్తారని హెచ్చరించారు. ఈసమావేశంలో కమిటీ నేతలు సంతోష్ ముదిరాజ్, ఆగంపాడు, పుట్టరాజు, చలపతి, వెంకటేశ్ వర్రె సంతోష్, బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న చొప్పరి శంకర్ ముదిరాజ్, ఉప్పరి నారాయణ, డా.ఆర్.వినోద్ తదితరులు

బిసిలు తమ ఓట్లతోనే రాజ్యాధికారం సాధించాలి : సంగెం సూర్యారావు

నాంపల్లి, మార్చి 30 ప్రభాతవార్త : బిసి కులాలన్నింటి ఏకతాటిపైకి తెచ్చి ఐకమత్యం చైతన్యంతో తమ ఓట్లతో తామే రాజ్యాధికారం సాధించాలని, దానికి ఎంతో దూరంలేదని బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు అన్నారు. బిసి టైమ్స్, బిసి సమాజ్, తెలంగాణ తమ్మలి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన తమ్మలి సామాజికవర్గ వార్డు సభ్యులందరికీ జరిగిన ఆత్మీయ అభినందన సభకు సంగెం సూర్యారావు, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ టి.నిరంజన్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. తమ్మలి కులస్తులు రాజకీయంగా ఎదగాలని, భవిష్యత్తులో ఉన్నతస్థాయిని అందుకోవాలని ఆకాంక్షించారు. బిసి సంఘాలు స్వయంప్రతిపత్తితో కులసంఘాలను కుల సమాజాలను ఆర్గనైజ్ చేయాలని, రాజకీయ పార్టీలకు అనుబంధంగా పనిచేయొద్దని, సంఘాలు స్వయంప్రతిపత్తితో వ్యవహరించినప్పుడే రాజ్యాధికారానికి బిసిలు దగ్గరవుతారని స్పష్టం చేశారు. టి.నిరంజన్ మాట్లాడుతూ బిసిలలో రాజకీయ చైతన్యం ఎంతో అవసరమని, అప్పుడే అనుకున్నది సాధించవచ్చునని అన్నారు. తమ్మలి కులం పక్కన శూద్ర, నాన్‌బ్రాహ్మణ పేర్లు తొలగించడానికి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వడం జరిగిందని, క్యాబినెట్ సమావేశాల్లో చట్టబద్ధత వస్తుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తమ్మలి సంఘ రాష్ట్రాధ్యక్షుడు వటపత్రసాయి, బిసి సమాజ్ గౌరవాధ్యక్షుడు శివార్చక విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస సాగర్, మల్లికార్జున్ వీణదరి హైమవతి, విఠల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న టి.నిరంజన్, సూర్యారావు, వటపత్రసాయి తదితర నాయకులు

చంపా దర్వాజ హనుమాన్ మందిరంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

చార్మినార్,మార్చి 30 ప్రభాతవార్త : రాష్ట్ర హైకోర్టు ఆవరణలో ఉన్న చంపా దర్వాజ శ్రీ హనుమాన్ మందిరంలో ఏప్రిల్ నెల రెండవ తేదీన చంపా దర్వాజ యువసేనా భాగ్యనగర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలు జరగనున్నాయి.హనుమాన్ జయంతి సందర్భంగా మందిరాన్ని అందంగా తీర్చిదిద్దారు.హనుమాన్ జయంతి రోజున చంపా దర్వాజ హనుమాన్ మందిరంలో అభిషేకాలు,ప్రత్యేక పూజలు జరగనున్నాయని నిర్వాహకులు వెల్లడించారు.అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు మందిరం నుంచి రథ యాత్ర ప్రారంభమై నయాపూల్,మదీనా చౌరస్తా, రికాబ్‌గంజ్, బడ్ కాజాడ్,ఘాన్సీ బజార్,హైకోర్టు పోస్టాఫీస్,సిటీ కళాశాల మీదుగా తిరిగి మందిరానికి చేరుకుంటుంది.పలు రకాల వేషధారణాలు ఉంటాయని,రాత్రి 8.31 గంటలకు ఘాన్సీ బజార్ చౌరస్తాలో మహా హారతి కార్యక్రమం,ఏప్రిల్ 5వ తేదీన మందిరంలో భండార్ కార్యక్రమం జరుగుతుందని యువ సేనా ప్రతినిధులు తెలిపారు.

చార్మినార్ వద్ద స్వచ్ఛత డ్రైవ్ కార్యక్రమం

చార్మినార్ వద్ద జరిగిన స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్,రంగారెడ్డి జిల్లా టూరిజం అధికారి ప్రభాకర్

చార్మినార్,మార్చి 30 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికప్లాన్‌లో భాగంగా చార్మినార్ వద్ద హైదరాబాద్,రంగారెడ్డి జిల్లా టూరిజం అధికారి ఎస్. ప్రభాకర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత డ్రైవ్ కార్యక్రమం జరిగింది.చార్మినార్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్,రంగారెడ్డి జిల్లా టూరిజం అధికారి ఎస్.ప్రభాకర్, అంజయ్య,వేణు, అక్షయ్,స్వెచ్‌కో సిబ్బంది,చార్మినార్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లోని వెస్లీ హైస్కూల్ 1971 బ్యాచ్ విద్యార్థులు 55 సంవత్సరాల తర్వాత ప్రధానోపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న దృశ్యం

క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదం : సీఐ శివప్రసాద్

పవర్‌లిఫ్టింగ్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను అందిస్తున్న సీఐ శివప్రసాద్

శేరిలింగంపల్లి,మార్చి 30 ప్రభాతవార్త

క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి,క్రమశిక్షణకు, దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయని మియాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్,బిజేపి నేత బోయిని అనూష మహేశ్‌యాదవ్ సహకారంతో డబ్ల్యూఆర్‌పిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో పవర్ లిఫ్టింగ్,డెడ్‌లిఫ్ట్,బెంచ్ ప్రెస్ వంటి విభాగాలల్లో మహిళలు, పురుషులు రెండు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మియాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ.. క్రీడాపోటీలు యువతరంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడలతో ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటుచేయటానికి సహాయపడతాయన్నారు. భవిష్యత్తులో పవర్ లిఫ్టింగ్ వంటి క్రీడా కార్యక్రమాలు విస్కృతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ కృష్ణగౌడ్,ఎర్ర మహేశ్,హరి, అభిలాష్, ఇందు, తిరుపతి,మనోజ్ యాదవ్, అఖిల్‌యాదవ్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

రసవత్తరంగా హరవిలాసం నృత్య రూపకం

కళాకారులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి మార్చి 30 (ప్రభాతవార్త) : ధాత్రి సంక్షేమ సంఘం, ధాత్రి కళాంజలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంగీత, నృత్య, జానపద నాటకోత్సవాలు సోమవారం జ్యోతినగర్ కమ్యూనిటీ హాల్‌లో కనువిందుగా సాగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రవళి ఆర్ట్స్ అకాడమీ శిష్య బృందం ప్రదర్శించిన వివిధ కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ముఖ్యంగా హరవిలాసమ్ము నృత్య రూపకం ఆద్యంతం భక్తి భావంతో, రసస్ఫూర్తితో సాగి చూపరుల ప్రశంసలు అందుకుంది. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ప్రముఖ కూచిపూడి నృత్య గురువు రవళి రమేశ్ బాబును కళా ప్రపూర్ణ బిరుదుతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త శ్రీమతి శైలజా మిత్ర, విశిష్ట అతిథులు శ్రీ బాల గంగాధర్, పి. విజయలక్ష్మిలతో కలిసి ధాత్రి సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి శాంతకుమారి ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అద్భుత ప్రదర్శనలిచ్చిన వైష్ణవి, శిరీష, భవాని, సహస్ర, ప్రవళిక, ప్రజ్వ, సాయిదిశిత, స్నిగ్ధప్రియలను అభినందిస్తూ జ్ఞాపికలను ప్రదానం చేశారు.

అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనుకూలం

సైఫాబాద్, మార్చి 30 ప్రభాతవార్త: గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించేందుకు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అనుకూలంగా ఉందని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ నాగరిగారి ప్రీతం చెప్పారు. ఈ అంశాన్ని రైతు కమీషన్ క్షుణంగా పరిశీస్తున్నదని, భవిష్యత్తులో ఏలాంటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకుంటుందన్నారు. తెలంగాణ భూ రక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'భూ హక్కు సాధన సభ'లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షల ఎకరాలకు పైగా భూమి పంపిణీ జరిగిందని, తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేల ఎకరాల భూములను గుంజుకున్నదని ఆరోపించారు. ధరణి పేరిట 50 లక్షల ఎకరాల భూమిని కబ్జా చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన వివరాలను సిఎం రేవంత్‌రెడ్డికి అందజేశామని, త్వరలో భూ భకాసురులను నడిరోడ్డుమీదకు తీసుకువస్తామని ఆయన హెచ్చరించారు. రైతులకు రుణమాఫి చేయడం జరిగిందని, అన్యాక్రాంతమైన 50 లక్షల ఎకరాల అసైన్డ్ భూమిని స్వాదీనం చేసుకుంటామన్నారు. భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, సలహాదారు రాపోలు రాములు, రేగుంట సునీల్, డా.పేరుమాండ్ల రామకృష్ణ, డా.సంద్రు నరసింహ్మా, మూసి శంకరన్న, జీవనజ్యోతి తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వాలు పంచిన అన్ని రకాల భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని, అన్యాక్రాంతమైన భూములను పేదలకే తిరిగి పంపిణీ చేయాలని, ప్రభుత్వం హెచ్ఎండిఎ సంస్థ ద్వారా సేకరించిన భూములను లేఅవుటు చేసిన దానిలో లబ్ధిదారులకు సగం ఇవ్వాలని, భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇవ్వాలని, రాష్ట్రంలో అసైన్డ్ భూముల కమీషన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బ్రహ్మయ్య. పరుశురామ్ తదితరులు ప్రసంగించారు.

సభలో ప్రసంగిస్తున్న నాగరిగారి ప్రీతం

చరిత్రకారుల కొత్త ఆవిష్కరణలు పరిశోధనలు మానవాళికి అందించాలి

-ప్రభుత్వ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి

నాంపల్లి, మార్చి 30 ప్రభాతవార్త : నానాటికీ అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికత యుగంలో చరిత్రకారులు కొత్త ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, చరిత్ర పరిశోధనలను మానవాళికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ప్రభుత్వ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు వి.బాలకృష్ణారెడ్డి సూచించారు. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో విశ్వవిద్యాలయ చరిత్ర, సంస్కృతి, పర్యాటకశాఖ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రసఝరి విద్యాత్మక ప్రసంగాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిధ్వనించే గతం: సమాజాన్ని తీర్చిదిద్దే చరిత్ర, వారసత్వం అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య వి.బాలకృష్ణారెడ్డి ఆధునిక సాంకేతిక వ్యవస్థలోని కృత్రిమ మేధస్సును ఉపయోగించి వివిధ అంశాలపై సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా పరిశోధకులు వాస్తవరీతిలో చరిత్రను భావితరాలకు ఉపయోగపడే విధంగా అందించాలని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావవు కీలకోపన్యాసంలో సాహిత్యం తరతరాల వారసత్వ సంపదని, చరిత్రకారులు సాహిత్యం, సంస్కృతి, చరిత్రలను ఆయా కాలమానాలకు అనుకూలంగా కొంగ్రొత్త విశ్లేషణలతో, నైపుణ్యాలతో వారసత్వంగా అందిస్తున్నారని అభిప్రాయం వ్యక్తపరిచారు. గడిచిన ప్రతీ నిముషం చరిత్రలో ఒక భాగమేనని, గతానికి వర్తమానానికి అనుసంధానమే చరిత్రని ఆయన గుర్తుచేశారు. నేటి సామాజిక మాధ్యమాల విపరీత పోకడల ద్వారా భవి

తెగిపోయిన చేతి ముందు భాగాన్ని మళ్లీ అమర్చిన వైద్యులు

కంటోన్మెంట్,మార్చి 30 ప్రభాతవార్త: ప్రమాదంలో పూర్తిగా తెగిపోయిన ఎడమ చేతి భాగాన్ని (ఫోర్‌ఆర్మ్) విజయవంతంగా అమర్చి రోగి చేతిని మైక్రో సర్జరీ ద్వారా విజయవంతంగా అమర్చి రోగి చేతిని కాపాడడం జరిగిందని సికింద్రాబాద్ మెడికవర్ ఆసు పత్రి ప్లాస్టిక్ సర్జరీ అర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ కె.అభినవ్ కుమార్ తెలిపారు. సోమవారం సంగీత్ చౌరస్తాలోని మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుప్రాన్ ప్రాంతానికి చెందిన మల్లేశ్ 36 అనే వ్యక్తి ఓ పెంపెనీలో పనిచేస్తుండగా ప్రమాదశాత్తూ ఎడమ చేతి ముందు భాగం పూర్తిగా తెగిపోవడంతో చికిత్స నిమిత్తం అత్యవసరంగా మెడికవల్ ఆసుపత్రిని సంప్రదించారు. ఆ రోగికి 7 గంటల పాటు శస్త్ర చికిత్స జరిపి ఎముకలను ప్లేటింగ్ ద్వారా స్థిరపర్చి అల్నార్ ఆర్టరీ, రెండు వీన్లను మరమ్మత్తు చేసి రక్తప్రసరన పునరుద్ధరించి విజయవంతంగా సర్జరీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అనస్థిషియా వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్, యూనిట్ హెడ్, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : వెంకటేశ్వర్ రెడ్డి

అడ్డగుట్ట,మార్చి 30 ప్రభాతవార్త: మురికివాడల్లో నివాసం ఉంటు న్న నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వాయు క్లీనిక్ నిర్వాహకులు డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, గైనిక్ విభాగం వైద్య నిపుణులు డాక్టర్ బి.జ్యోతి, అడ్డగుట్ట బిఆర్ఎస్ నేత దేవయ్యలు తెలిపారు. సోమవారం తుకారాంగేట్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. రోగులకు వైద్య పరిక్షలు,ఇసిజీ,బీపీ,షుగర్,కిడ్నీ పరిక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

తుకారాంగేట్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి

లబ్ధిదారులకు తక్షణమే ప్లాట్లు కేటాయించాలి : కొంతం దీపిక

అడ్డగుట్ట,మార్చి 30 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వెస్ట్ మారేడ్‌పల్లిలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లల్లో అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే ప్లాట్స్ అలాట్ చేయాలని కోరుతూ మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక సోమవారం ప్రజా వాణిలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి విజ్ఞప్తి చేశారు. ఎప్పుడో నిర్మించిన 2బిహెచ్‌కెలో లబ్ధిదారులకు ప్లాట్లు కెటాయించకపోవడంతో పేదలు అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారని, నిర్మించిన ఇండ్లు కూడా పూర్తిగా డ్యామే జ్ అవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే లబ్ధిదారులకు ప్లాట్లు కెటాయించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాజీ కార్పోరేటర్ కొంతం దీపిక

1న కూకట్‌పల్లిచిత్తారమ్మ దేవస్థానంలో మహాలక్ష్మి యాగం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 30, ప్రభాతవార్త శ్రీ లక్ష్మీ అమ్మవారి తీరునక్షత్ర పుట్టి నరోజు సందర్భంగా విశ్వ శ్రేయస్సు కోసం ఏప్రిల్ 1వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కూకట్‌పల్లి శ్రీ చిత్తారమ్మ దేవస్థానంలో శ్రీ మహాలక్ష్మి యాగం భక్తి శ్రద్ధలతో నిర్వ హించబ డుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఓ ప్రకటనలో తెలియజేశారు.ఈ పవిత్ర కార్యక్రమంలో హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య అనుగ్రహం పొందవలసిందిగా ఆహ్వానం తెలుపుతున్నామనీ శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహణ కమిటీ సభ్యులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. అదేవి ధంగా కార్యక్రమానికి విచ్చేసే భక్తులు వివిధ ప్రసాదములు స్వీక రించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరుతు కార్యక్రమం యొ క్క పాంప్లెట్ పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

పాంప్లెట్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సన్న బియ్యంతో పేదవాడి ఆకలి తీరుతుంది : వెంకటేష్ గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 30, ప్రభాతవార్త గత ఏడాది ఉగాది కానుకగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించిన పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలోని వి.శ్రీనివాస్ అనే వికలాంగుని కుటుంబం వారి ఇంటికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌ని ఆహ్వానించి, సన్న బియ్యంతో భోజనం వండి వడ్డించడంతో ఆయన వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సన్న బియ్యం బువ్వతో సి.ఎం రేవంత్ రెడ్డి తెలంగాణ పేద ప్రజల గుండెల్లో నిలిచి పోయారని అన్నారు. గత ఏడాది నుండి రేషన్ దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం పంపిణి రేషన్ దుకాణాల ద్వారా నిరంతరాయంగా జరుగుతోందని అన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనతని అన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పేదలకు నాణ్యమైన బియ్యం అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఇంటికి పిలిచి సన్నబియ్యంతో అన్నం వండి అందించిన శ్రీనివాస్ మాధవి దంపతులను వెంకటేష్ గౌడ్ శాలువాతో సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివరాజ్ గౌడ్, సిహెచ్.భాస్కర్, పోశెట్టిగౌడ్, ఖాజా, రవీందర్, వివేక్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం భోజనం చేస్తున్న వెంకటేష్‌గౌడ్

ప్రజావాణిలో సరస్వతీనగర్ రోడ్ల సమస్యపై ఫిర్యాదు

లలితాబాగ్, సరస్వతీనగర్‌లో రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ జెడ్పీ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బస్తీవాసులు

చాంద్రాయణగుట్ట, మార్చి 30, ప్రభాతవార్త : జీహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తమ బస్తీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానికులు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సరియైన రోడ్లు లేని కారణంగా చిన్నపాటి వర్షానికి నడవలేని పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. బస్తీని వరద చుట్టుముట్టి ఇళ్ళలోకి మురికి నీరు చేరుతుందన్నారు. ఆ బస్తీవాసి నవ సాయి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం గత కొన్నేళ్లుగా సరస్వతీనగర్ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. కాగా ప్రజావాణిలో టౌన్‌ప్లానింగ్, ఆస్తి పన్నులపై మొత్తం రెండు ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగాజోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జోన్ పరిధిలో వీధి దీపాలు, కుక్కలు బెడదా, క్రీడా మైదానాలు, పార్కులు, దోమల సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో జోనల్ ఇంజినీరింగ్ ఎస్ఈ ఇందిరా, యూబీడి డిప్యూటీ డైరెక్టర్ దేవజా, జోనల్ ఏఎంసీ కె.రాజారావు, మలేరియా ఎస్ఈ నామాల శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్లు రాజేష్, హమీద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
